RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 21 ఆదివారం సంపుటి : 28 సంచిక : 174


2లో

## నెమలి గుండానికి పోటెత్తిన వరద నీరు

## మహిళలు, పిల్లల భద్రతపై జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ స్పెషల్ ఫోకస్




అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లాలో ఎవరైనా మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలు, లైంగిక దాడులకు పాల్పడినా ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ దామోదర్ స్పష్టం చేశారు.ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలు పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీలకు వెళ్లిన జిల్లా ఎస్పీ సత్వరం ఒక బాధితురాలికి న్యాయం చేకూర్చారు. బాధితురాలు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా మహిళలు,పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించినా,అఘాయిత్యాలు, లైంగిక దాడులకు 2లో

## ప్రధాని మోది పాలనకు ఆకర్షితులై బిజెపిలో చేరిన యువకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై మార్కాపురంలో కొందరు యువకులు బిజెపిలో చేరారు.వారికి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మార్కాపురం ఆర్యవైశ్య సంఘం 2లో

## దేవదాయ శాఖలో విలీనమైన ఆంజనేయస్వామి దేవస్థానం



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోనీ రేడియో బావి సెంటర్ వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఉత్తర్వుల మేరకు సింగిల్ ట్రస్ట్ గా కొనసాగుతున్న పాలుగుళ్ల అనసూయమ్మ నుండి గిద్దలూరు గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు అస్యూమ్ చేయడం జరిగింది. రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు, ఇతర కార్యనిర్వహణ అధికారులు ఆలయ అర్చక స్వామి సమక్షంలో ఆలయంలో గల విలువైన వస్తువులకు పంచనామా నిర్వహించారు. ఇప్పటి నుంచి ఆలయ పరిపాలన విధులు కార్యనిర్వహణాధికారి పరిధిలో ఉంటాయని ఆలయ అభివృధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు.

## ఎత్తిపోతలకు చాన్నాళ్ళ తర్వాత జలకళ



అగ్ని న్యూస్,మాచర్ల : మండలంలోని పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతలకు వరద ప్రవాహం పెరిగింది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎత్తిపోతల జలకళ ను సంతరించుకుంది.ఎగువన వర్షాలు భారీగా పడుతుండటంతో వాగులు,అటవీ 2లో

## నెమలి గుండానికి పోటెత్తిన వరద నీరు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు: రాచర్ల మండలం జె పుల్లలచెరువు గ్రామ పరిధిలోని నల్ల మల అడవుల్లో కొలువై యున్న నెమలి గుండ్ల రంగనాయక స్వామి పాదాల వద్ద ఉన్న నెమలి గుండానికి వరద నీరు పోటెత్తుతుంది. శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షాలకు గుండ్ల బ్రహ్మేశ్వరం ప్రాంతం నుండి వరదనీరు భారీగా నెమలి గుండానికి చేరుతుంది. నెమలిగుండ్లనికి జలకళ రావడంతో భక్తులు, స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## మహిళలు, పిల్లల భద్రతపై జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ స్పెషల్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

పాల్పడినా ఉపేక్షించేది లేదని,నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందని, జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు వారిపై నేరాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తమ పిర్యాదుపై జిల్లా ఎస్పీ స్వయంగా స్పదించి సత్వరమే తమకు న్యాయం జరిగేలా చేసిన జిల్లా ఎస్పీ కి పోలీసులకు బాధితురాలు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రధాని మోది పాలనకు ఆకర్షితులై బిజెపిలో చేరిన యువకులు

మొదటి పేజీ తరువాయి

పట్టణ జాయింట్ సెక్రెటరీ పాదర్తి ఆంజనేయులు, బీసీ నాయకులు మద్రిపూడి రామకృష్ణ, 18వ బ్లాక్ బీసీ సంఘం నాయకులు పోలేబోయిన ఆంజనేయులు, బీహార్ కిషన్, పవన్, తదితరులు చేరారు. దేశభక్తి జాతీయ భావాలు గల యువకులు భారతీయ జనతా పార్టీలో చేరి దేశ అభివృద్ధికి దోహద పడాలని ఇన్చార్జి కృష్ణారావు కోరారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎత్తిపోతలకు చాన్నాళ్ళ తర్వాత జలకళ

మొదటి పేజీ తరువాయి

మార్గాల ద్వారా వరద నీరు ఎత్తిపోతలకు చేరుకుంటుంది.ఎత్తిపోతల 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది.జలపాత అందాలు చూసేందుకు సందర్శకులు ఎత్తిపోతల చేరుకుంటున్నారు.

## విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి



అగ్ని న్యూస్,దోర్నాల: మండలంలోని చిన్న గుడిపాడు పొలాల్లో విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఈ గేదెలు మృతి చెందడం తో తమ జీవనాధారాన్ని కోల్పోయామని అధికారులు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.



## భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరి

అగ్ని న్యూస్,భద్రాచలం : భద్రాచలం దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. తెలంగాణతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలోకి వరద నీరు చేరటంతో ప్రవాహం పెరుగుతోంది. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ గ్రామాల్లోని వాగులు పొంగి పొర్లుతున్నాయి. శనివారం ఉదయం 8 గంటలకు భద్రాచలం దగ్గర 31.5 అడుగులకి నీటిమట్టం చేరుకుంది. ఈ వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తుండ టంతో.. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రామాలయం స్నానాల ఘాట్ నీటి ముని గింది. పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. వరద ఉధృతి నేపథ్యంలో ముంపు ప్రాంతా ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు...

## కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వే



- పరిశీలించిన సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమయ

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో ఆశాలు, ఏఎన్ఎంలు ఇంటింటా చేపడుతున్న కుష్టు వ్యాధి సర్వేను సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్. సుమయ మాట్లాడుతూ కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని తప్పులు లేకుండా నిర్వహించి రోగులను గుర్తించాలని, గుర్తించిన రోగులకు తక్షణమే తగిన చికిత్సను వెంటనే అందించాలని తెలిపారు. సమాజంలో కుష్టి వ్యాధి ఉన్నవారిపై వివక్షణ చూపవద్దని కుష్టు వ్యాధి ఇతర అంటు వ్యాధుల వలె సూక్ష్మ క్రిమిన వస్తుందని ఇది మైక్రో బ్యాక్టీరియా ద్వారా సంక్రమించు ఒక అంటు వ్యాధి అన్నారు. దీనిని హాన్సెన్ వ్యాధిగా కూడా పిలుస్తారని కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే, మైక్రో బ్యాక్టీరియా లెప్రొమాటోసిస్ బ్యాక్టీరియా వలన కలిగే దీర్ఘకాలిక వ్యాధి అని ,కుష్టువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడటం,వైద్యుల సలహాలు,సూచనలు పాటించడం,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పూర్తిగా నయం చేసుకోవచ్చు. అలాగే శరీరం పై స్పర్శ లేని మచ్చలు,చర్మం పొడిబారడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షను చేయించుకోవడం, ఒకవేళా కుష్టు జబ్బుగా గుర్తిస్తే వెంటనే సరియైన చికిత్స చేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించవచ్చన్నారు. కుష్టు అనేది శాపం కాదని, అన్ని వ్యాధుల లాగే ఇది కూడా ఒక జబ్బేనని గుర్తించి సకాలంలో చికిత్స చేయించుకునేలా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం కుష్టి వ్యాధి సర్వేపై ఆశ వర్కర్లకు ఏఎన్ఎం లకు తగిన సూచనలు సలహాలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, సబ్ ఆఫీసర్ రంగనాయకులు , ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

- డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు శర్మ



అగ్ని న్యూస్,గిద్దలూరు:పట్టణంలోని ఉత్తరప్రదేశ్ లో ఫతేపూర్ జిల్లా కరోలి గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి శని వారం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్రలో బాగంగా గిద్దలూరు పట్టణానికి వచ్చిన శివకరణ్ స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, భారతదేశ కోసం అమరులైన వారికి ని వాళులర్పిస్తూ చెట్టు నాటారు. మన దేశంకోసం ప్రాణాలర్పించిన వారికి మాటలతో కాకుండా చెట్లు నాటి ప్రకృతిని కాపాడుతూ వారి ఆత్మ శాంతి చేకూరే విధంగా చె ట్లు నాటాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు మండల డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు శర్మ మాట్లాడుతూ చెట్లు నాటి పర్యావరణాన్ని కా పాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముందుగా వారిని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. 15 వేల కిలోమీటర్లు పైగా చెప్పులు లేకుండా జాతీయ జెండా పట్టుకుని దేశం సుభిక్షంగా ఉండాలని పాదయాత్ర చేస్తున్న శివ క రణ్ కి బిజెపి సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఆర్థిక సహాయ సహకారాలు అం దించి ఆయనను ముందుకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి, గిద్దలూరు మండల బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి,జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి ఆంజనేయులు, గిద్దలూరు రూర ల్ బి జె పి అధ్యక్షులు కాకర్ల తిరుపాల్ రెడ్డి తాలూకా బిజెపి కోకన్వీనర్ గుమ్మా రాముడు నాగేశ్వరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు దారు హక్కు పై కౌలు రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని చింతగుంట, తిప్పాయపాలెం గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన కౌలు రైతులకు పంట సాగు దారు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రా రంభమైందని, కావున గ్రామంలోని కౌలు రైతులు మీ యొక్క ధరకాస్తులను వీ.ఆర్ ఓ లకు ఇవ్వాలని తెలియజేసారు. దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డులు ఇస్తారని తెలియజేసారు. పంట రుణాలు, ఈ- పంట నమోదు, పంట నష్టపరిహా రం, పంటల భీమా, పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు సైతం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చింతగుంట, తిప్పాయ పాలెం గ్రామాల వీ.ఏ.ఏ లు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నూతన సాంకేతికత అందిపుచ్చుకోవాలి

- యం ఈ ఓ లు శార్వాణి, మాల్యాద్రి



అగ్ని న్యూస్, కంభం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ప్రధానోపాధ్యాయుల సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు బి.మాల్యాద్రి, కె.శర్వాణి లు మాట్లాడుతూ ఉపా ధ్యాయులు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఉంటారనీ, ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా వుంటూ పాఠశాల విద్య లో అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని అడుగులు వేయాలని అన్నారు. మండలంలోని పాఠ శాలల సౌకర్యాలు, అభివృద్ధి, సమగ్ర విద్యా ప్రణాళికలపై చర్చించారు. విద్యా ప్రవేశ్ ద్వారా రోజువారీ కార్యక్రమాల ను అమలుచేస్తూ దీక్షా అనువర్తనంలో ప్రవేశించాలనీ, విద్యాశాఖ ప్రవేశపెట్టిన శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని తెలిపారు.అనంతరం పాఠశాల వారీగా సమస్యలను సమీక్షించి సందేహ నివృత్తి చేశారు.ఈ కార్యక్రమ ంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎంఈ ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ ఔషధాలు తయారీ సంస్థ దివీస్ వారి జాబ్ మేళా

అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక సాధన డిగ్రీ కళాశాలలో 22 వ తేదీ సోమవారం అత్యున్నత స్థాయి బహుళజాతి ఔ షధ తయారీ సంస్థ దివీస్ లెబోరెటరీస్ లిమిటెడ్ ఉద్యోగ నియామకాలు నిర్వహించనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ కప్పగంతుల మధుసూదన్ అన్నారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతున్న ఈ జాబ్ డ్రైవ్ కు హాజరయ్యేవారు బీఫార్మసీ ( సి ఏ పి సి క్యూ ఎన్ ఆర్ ఏ) బీటెక్ కెమికల్, బీటెక్ మెకానికల్, బిఎస్సి కెమిస్ట్రీ లేదా మైక్రో బయాలజీ, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ లేదా అనలిటికల్ కెమిస్ట్రీ ఐటీఐ ఎలక్ట్రికల్ లేదా ఫిట్టర్ ఉత్తీర్ణులై ఉండాలని ప్రిన్సిపల్ డాక్టర్ కె మధుసూదన్ తెలిపారు. శిక్షణ మరియు ప్రాంగణ ని యామకాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉద్యోగ నియామక ప్రక్రియ కు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ హాజరై ఉన్నత స్థాయి ఉద్యోగం పొందే విధంగా ప్రయత్నం చేయాలని విభాగం సమన్వయకర్త కే పవన్ కుమార్ తెలిపారు. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ పదార్థాల తయారీలో ప్రపంచ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచి అమెరికాకు చెందిన యు నైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేటివ్ చే పలుమార్లు ఆమోదించబడి రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడలో ఔషధాల అతిపెద్ద ఉత్పత్తి కర్మాగారాలు కలిగిన దివిస్ నందు ఉద్యోగం చేయాలని ఎంతో మంది ఎదురు చూస్తారని మార్కాపురం మరియు పరిసర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని దివిస్ జనరల్ మేనేజర్ కే సుబ్బారావు పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు పూర్తి వి వరాలతో కూడిన బయోడేటా తో పాటుగా అన్ని రకాలైన ఉత్తీర్ణత పత్రాల నకళ్లను వెంట తీసుకురావాలని ఇతర వివ రాల కొరకు 9440748307 కు నేరుగా సంప్రదించవచ్చునని ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
21 ఆదివారం , జులై 2024

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - కలెక్టర్ తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్,ఒంగోలు : సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, సంబందిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర రావు తో కలసి డయేరియా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య భద్రతపై.. సంబంధిత శాఖల అధికారులు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం అన్నారు. గ్రామ, పట్టణ స్థాయిలో వైద్యారోగ్య, ప్రజారోగ్య, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది బాధ్యతగా, విధిగా పనిచేస్తేనే.. ప్రజారోగ్య భద్రత సాధ్యం అవుతుందన్నారు. సంబందిత అధికారులు తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రాల పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఏఎన్ఎం, ఆశ, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ శాఖ పరిధిలోని అన్ని రకాల మంచినీటి పథకాల నిర్వహణలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలో ఇక నుండి ప్రతి శుక్రవారాన్ని డ్రైడే గా కాకుండా ప్రతి రోజు డ్రై డే గా పాటించాలన్నారు. ప్రతి రోజు డ్రై డే అమలు జరిగేలా మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, తహసిల్దార్లను, డివిజన్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు వేడి నీటిని తాగడం, స్వీయ పరిశుభ్రతను పాటించడంపై అవగాహన, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి కేసులు రాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా డయేరియా సంబంధిత కేసులు గుర్తించినట్లయితే.. ఆయా గ్రామాల్లో తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల పారిశుద్ధ్యంపై సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖాధికారులు, ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి.. భోజన శాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. హాస్టళ్లలో విధిగా పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఎక్కడా కూడా నీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలల పరిధిలోని వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ చర్యలను పరిశీలించాలన్నారు. తరచూ నీటి ట్యాంకులని శుభ్రం చేయాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే.. పిల్లల శుభ్రత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు వ్యకగత పారిశుధ్యం, పౌష్టికాహార ఆహారపు అలవాట్ల గురించి తెలియజేయాలన్నారు. అలాగే వర్షపు నీరు నిల్వ లేకుండా పంచాయతీ రాజ్, మునిసిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆరోగ పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి.. క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచి.. తరచూ శానిటేషన్ చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. తరచూ తాగునీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలన్నారు.



మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపిడిఓ లు, డివిజన్ స్థాయిలో డివిజన్ స్థాయి అధికారులు ఈ విషయాలపై పూర్తీ స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సిఈఓ మాధురి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఈ మర్దన్ అలీ, సాంఘిక సంక్షేమ సఖ డిడి లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజన, వివిధ శాఖల అధికారులు, క్షేత్ర స్థాయిలో డివిజనల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం





## వర్షం కురుస్తున్నా.. ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మతులు

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణం లో 21వ బ్లాక్ నందు శుక్రవారం రాత్రి కురిసిన వర్ష ప్రభావం వలన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పెద్ద శబ్దంతో ఫెయిల్ అయింది. వెంటనే ఈ విషయంపై జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తిరుమల శెట్టి వీరయ్య అధికారులకు చరవాణి ద్వారా తెలిపినారు ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి శనివారం ఉదయం విద్యుత్ సిబ్బంది వర్షమును కూడా లెక్కచేయకుండా పాత ట్రాన్స్ఫార్మర్ తీసేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయటం జరిగింది. దీంతో వార్డు వాసులు విద్యుత్ సిబ్బంది ని కొనియాడారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**

క్రమశిక్షణాయుతమైన
విద్యకు ఖచ్చితమైన భరోసా...



Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

**INTERMEDIATE**

M.P.C | C.E.C
Bi.P.C | H.E.C
M.E.C | M.L.T

**DEGREE COURSES**

B.Sc | B.C.A
B.Com | B.A

**PG COURSES**

M.Sc
M.Com



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)